# సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి వల్లనే

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుడికి ఘోర ప్రమాదం





- ఇల్లందు బంగ్లోస్ వద్ద ప్రత్యేక షెడ్డు ఏర్పాటు చేయాలి.

భూక్యా రమేష్ డిమాండ్

- గాయపడ్డ లక్ష్మీనారాయణ ను పరామర్శించిన నేతలు.
- మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేసిన సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు నాయకులు.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / నవంబర్ 20 / అక్షరం న్యూస్ -:

సింగరేణి కాంట్రాక్టు కార్మికుడిగా గత 15 సంవత్సరాల నుండి పనిచేస్తున్న లక్ష్మీనారాయణ నేడు ఇల్లందు బంగ్లోసు వద్ద పనికి వెళ్తుంటే కారు డి కొట్టి భారీ యాక్సిడెంట్ జరిగిందని ఈ యాక్సిడెంట్ లో ఎడమకాలు కింది భాగం విరిగి ఘోర ప్రమాదం జరిగిందన్నారు. దీనికి కారణం సింగరేణి యాజమాన్యమై అని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య రమేష్ అన్నారు. గత అనేక రోజుల నుండి గేటు వద్దనే కార్మికులందరికీ అటెండెన్స్ వేస్తూ పనులను పురమాయిస్తూ సూపర్వైజర్లు కాంట్రాక్టర్లు రోడ్డుకు దగ్గరగానే విధులను నిర్వర్తిస్తూ ఉంటున్నారనీ తెలిపారు . కార్మికుల రక్షణ కోసం ఒక షెడ్డును నిర్మించి దాంట్లో ఒక రూమును కేటాయించాలని అనేకసార్లు అధికారులకు విన్నవించుకున్నప్పటికీ సరైనటువంటి స్పందన లేదని ఆయన అన్నారు . సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కారం చేయమంటే యాజమాన్యం సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన అన్నారు. నిర్లక్ష్య వైఖరి వల్లనే ఈ ఘోర ప్రమాదం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సింగరేణి ఆసుపత్రికి సిఐటియు నాయకులు వెళ్లి లక్ష్మీనారాయణ వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ఓదార్చారు సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి తగిన వైద్య సహాయానికి అయ్యే ఖర్చు మానవతా దృక్పథంతో ఇవ్వాలని వారు కోరారు. వెంటనే సింగరేణి యాజమాన్యం స్పందించి వైద్యానికి సంబంధించినటువంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మంచి వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. యాక్సిడెంట్కు కారణమైన కారు డ్రైవర్ని వెంటనే పోలీసులు అరెస్టు చేసి లక్ష్మీనారాయణ కుటుంబానికి తగిన సాయం అందించేలా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. పరామర్శ చేసిన వారిలో సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు భాస్కర్ , గిరిబాబు తదితరులు పాల్గొన్నారు. లక్ష్మీనారాయణ పరామర్శించడానికి వచ్చిన సింగరేణి అధికారులతో సిఐటియు నాయకులు , ఇతర సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులతో చర్చించి తక్షణమే మంచి వైద్యం అందేలా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. అధికారులు వెంటనే స్పందించి అంబులెన్స్ ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం కు తరలించడం జరిగిందని తెలిపారు.




# వన్డే సిరీస్‌కు టీమిండియా

# కెప్టెన్‌గా రాహుల్!

## దక్షిణాఫ్రికా వన్డేతో రోహిత్, కోహ్లి పునరాగమనం

భారత్ -దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. మొదటి టెస్ట్ 30 పరుగుల తేడాతో ఓడిపోయిన తర్వాత, టీమ్ ఇండియా ఇప్పుడు నవంబర్ 22 నుంచి గౌహతిలో రెండో టెస్ట్ ఆడనుంది. దీని తరువాత, రెండు జట్లు నవంబర్ 30 నుంచి ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో తలపడనున్నాయి. వన్డే సిరీస్ కోసం బీసీసీఐ ఎలాంటి జట్టును సిద్ధం చేస్తుందో చాలా పేర్లు బయటకు వచ్చాయి. ఈసారి చాలా పెద్ద పేర్ల పునరాగమనం చర్చను మరింత పెంచింది. వన్డే సిరీస్‌కు కెప్టెన్సీ కెఎల్ రాహుల్‌కు దక్కే అవకాశం ఉంది. శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా ఆడటం అనుమానంగా ఉంది. అటువంటి పరిస్థితిలో, రాహుల్‌ను కెప్టెన్‌గా నియమించడం దాదాపు ఖాయం. భారత్, దక్షిణాఫ్రికా మధ్య వన్డే మ్యాచ్‌లు నవంబర్ 30, డిసెంబర్ 3, డిసెంబర్ 6 తేదీల్లో జరగనున్నాయి. చాలా కాలం తర్వాత వన్డేల్లో భారత్ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్ళు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఒకేసారి కనిపించారు. ఆస్ట్రేలియాతో జరిగిన ఇటీవలి వన్డే సిరీస్‌లో రోహిత్ అద్భుత ప్రదర్శన చేశాడు. ప్రారంభ మ్యాచ్‌లో తక్కువ పరుగులు చేసిన తర్వాత, అతను రెండో వన్డేలో అర్ధ సెంచరీ, మూడవ మ్యాచ్‌లో అద్భుతమైన సెంచరీ సాధించి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డును గెలుచుకున్నాడు. విరాట్ కోహ్లీ కూడా తన క్లాస్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. మొదటి రెండు మ్యాచ్‌ల్లో విఫలమైన తర్వాత, అతను మూడవ వన్డేలో 74 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి భారత్‌ను గెలిపించాడు. ఛేజింగ్‌లో తనకంటే గొప్పవారు లేరని మరోసారి నిరూపించాడు. దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్‌లో ఈ జోడీ జట్టుకు రన్ మెషిన్ అవుతుందని భావిస్తున్నారు. ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా ఆసియా కప్‌లో గాయపడిన తర్వాత ఇప్పుడు పూర్తిగా కోలుకున్నాడు. అతని రాక టీమ్ ఇండియా బ్యాలెన్సింగ్‌ను మరింత బలోపేతం చేస్తుంది. హార్దిక్ బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ ముఖ్యమైన పాత్ర పోషిస్తాడు. వేగవంతమైన బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు ఆస్ట్రేలియాతో జరిగిన %ాణ×% సిరీస్‌లో విశ్రాంతి ఇచ్చారు, కాని ఇప్పుడు అతను కూడా వన్డే సిరీస్‌లో తిరిగి రావచ్చు. అతని ఉనికి భారత బౌలింగ్‌కు పదును పెడుతుంది. అదేవిధంగా, దేశవాళీ క్రికెట్‌లో నిరంతరం పరుగులు సాధిస్తున్న రుతురాజ్ గైక్వాడ్‌కు కూడా జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది. అతని ఫామ్, స్థిరత్వం జట్టుకు పెద్ద ప్లస్ పాయింట్.




## 99లకే రాజు వెడ్స్ రాంబాయి టిక్కెట్




టాలీవుడ్ నుంచి రాబోతున్న తాజా చిత్రం 'రాజు వెడ్స్ రాంబాయి'. ఈ సినిమా శుక్రవారం 21నప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ మూవీపై బంపరాఫర్‌ని ప్రకటించింది చిత్రయూనిట్. ఈ సినిమా టికెట్ ధరను తగ్గించినట్లు చిత్రబృందం ప్రకటించింది. దీంతో సింగిల్ థియేటర్‌లలో ఈ చిత్రం రూ.99లకే అందుబాటులో ఉండబోతుండగా.. మల్టీప్లెక్స్‌లలో రూ.105గా నిర్ణయించినట్లు చిత్రబృందం తెలిపింది. తెలంగాణ రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రంలో అఖిల్, తేజస్విని జంటగా నటిస్తుండగా.. సాయిలు కంపాటి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాను వేణు వుడుగుల నిర్మిస్తుండగా.. బన్నీ వాసు, వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.

## అమీర్‌పేటలో అర్ధనగ్నంగా తిరుగుతా

### రాజు వెడ్స్ రాంబాయి డైరెక్టర్ సాయిలు



అఖిల్ రాజ్, తేజస్వి రావు జంటగా నటించిన 'రాజు వెడ్స్ రాంబాయి' నవంబర్ 21న శుక్రవరాం రిలీజ్‌కి సిద్ధం అవుతోంది. ఈటీవీ విన్ ఒరిజినల్స్ బ్యానర్‌పై రూపొందిన ఈ సినిమాకు సాయిలు కంపాటి స్టోరీ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం స్వయంగా నిర్వహించారు. ఇప్పటికే విడుదలైన ప్రతి అప్‌డేట్ మంచి అంచనాలు తీసుకొచ్చింది. అయితే తాజాగా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సాయిలు చేసిన కామెంట్స్ మాత్రం టాలీవుడ్‌లో పెద్ద చర్చగా మారాయి. మా సినిమా చిన్నదైనా, దాని వెనక ఉన్న ఎమోషన్ చాలా పెద్దది. పల్లెటూరి కథలు, అమాయకమైన ప్రేమ, ఊర్లో జరిగే నిజ జీవిత సంఘటనలు నాకు తెలుసు. నేను విమానం నుంచి దిగి వచ్చే హీరోల కథలు రాయలేదు. మన దగ్గర జరిగిన నిజమైన కథను తీసుకొచ్చా. ఈ సినిమా 15 ఏళ్ల పాటు నరకం చూసిన ఒక జంట నిజ జీవితాన్ని ఆధారంగా చేసుకున్నదని దర్శకుడు చెప్పారు. అలాగే సోషల్ మీడియాలో నెగిటివ్ ప్రచారం చేయొద్దు, సినిమా నచ్చకపోతే వదిలేయండని అభిమానులకు కోరుతూ.. మా టీమ్ ఎంత కష్టపడిందో మీకు సినిమా చూస్తే అర్థమవుతుంది. మన కష్టానికి తగిన ఫలితం తప్పకుండా వస్తుందని అంటూ విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే సోషల్ మీడియాలో నెగిటివ్ ప్రచారం చేయొద్దని కోరుతూ.. 'ఈ సినిమాకు నెగెటివ్ టాక్ వస్తే అమీర్‌పేట్ సెంటర్‌లో అర్ధనగ్నంగా తిరుగుతా!' అని ప్రకటించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. సినిమా టీమ్ కష్టాన్ని నమ్మి ఇలాంటి ఛాలెంజ్ చేస్తున్నానని చెప్పారు. సాయిలు కంపాటి స్టేట్‌మెంట్ నేపథ్యంలో ఇప్పుడు అందరి దృష్టి సినిమాపైనే పడింది.

## జయకృష్ణ మూవీకి జివి ప్రకాశ్ సంగీతం

సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేశ్ బాబు తనయుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్న విషయం తెలిసిందే. జయకృష్ణను హీరోగా పరిచయం చేస్తూ ప్రముఖ నిర్మాత అశ్వినీదత్ సమర్పణలో 'జెమినీ' కిరణ్ మూవీని ప్రొడ్యూస్ చేస్తున్నారు. దీనికి 'ఆర్.ఎక్స్. 100' ఫేమ్ అజయ్ భూపతి దర్శకుడు. అజయ్ భూపతి 'ఆర్.ఎక్స్. 100' తర్వాత 'మహాసముద్రం', 'మంగళవారం' చిత్రాలను రూపొందించారు. దర్శకుడిగా ఇది ఆయనకు నాలుగో సినిమా. జయకృష్ణ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో అతని సరసన ప్రముఖ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీ హీరోయిన్ గా నటిస్తోంది. గతంలో రవీనా టాండన్ పలు తెలుగు చిత్రాలలో హీరోయిన్ గా చేసింది. రాషాకు మాత్రం ఇదో తొలి తెలుగు సినిమా. ఇక తాజాగా ఈ సినిమాకు జీవీ ప్రకాశ్ కుమార్ ను సంగీత దర్శకుడిగా ఎంపిక చేసినట్టు మేకర్స్ తెలిపారు. అజయ్ భూపతి గతంలో దర్శకత్వం వహించిన సినిమాలకు చైతన్ భరద్వాజ్, అజనీశ్ లోకనాథ్ సంగీతం అందించారు. జీవీ ప్రకాశ్ కుమార్‌తో అజయ్ భూపతి వర్క్ చేయడం ఇదే మొదటిసారి. గడిచిన 19 సంవత్సరాలలో జీవీ ప్రకాశ్ కుమార్ వందకు పైగా సినిమాలకు సంగీతాన్ని అందించాడు.

## నేడు థియేటర్లలోకి అల్లరి నరేశ్ 12ఎ రైల్వే కాలనీ

టాలీవుడ్ యాక్టర్ అల్లరి నరేశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న థ్రిల్లర్ ప్రాజెక్ట్ '12ఎ రైల్వే కాలనీ'. నాని కాసరగడ్డ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో డాక్టర్ కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ చిత్రం 21న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే అల్లరి నరేశ్ టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. కాగా ఈ సస్పెన్స్ థ్రిల్లర్ ఇంకా థియేటర్లలోకి రాకముందే ఓటీటీ పార్ట్‌నర్‌ను ఫిక్స్ చేసుకుంది. ఈ మూవీ ఓటీటీ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియో భారీ మొత్తానికి దక్కించు కున్నట్టు టాలీవుడ్ సర్కిల్ సమాచారం. థియాట్రికల్ రన్ తర్వాత మేకర్స్ ఓటీటీ రిలీజ్ డేట్‌పై క్లారిటీ ఇవ్వనున్నారు. 12ఎ రైల్వే కాలనీలో సాయికుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, గగన్ విహారి, అనిష్ కురువిల్లా, మధుమణి కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## రహదారులపై వరి ధాన్యం ఆరబెట్ట వద్దు

**జనగామ రూరల్ సిఐ శ్రీనివాస్ రెడ్డి**



జనగామజిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) నవంబర్ 20:

రైతులు రహదారులపై వరి ధాన్యం ఆరబెట్టడం ప్రమాదకరమని, జనగామ రూరల్ సిఐ శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. రహదారులను వాహన రాకపోకలకు సురక్షితంగా ఉంచడం అందరి బాధ్యత అని గుర్తుచేశారు.రహదారులపై వరి ఆరబెట్టడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయి,రహదారిపై వరి ధాన్యం పడి ఉండటం వాహనాల సజావుగా వెళ్లే మార్గాన్ని అడ్డుకుంటుంది అన్నారు,వాహనదారులు వేగం తగ్గించుకోవడం, మార్గం మార్చుకోవడం, ఇరుకైన ప్రదేశాల్లో వాహనాలు నడపడం వంటి పరిస్థితులు ఏర్పడి ప్రమాదాల అవకాశాలు పెరుగుతున్నాయి.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు వరిపై జారిపడి పడిపోయే ఘటనలు నమోదు అవుతున్నాయి.అత్యవసర సేవల వాహనాలు, అంబులెన్సులు, ఫైర్ సర్వీస్, పోలీసు వాహనాలు ఆలస్యానికి గురై ప్రభావితమవుతున్నాయి.రహదారి ప్రజలందరికీ చెందినదిరహదారులు ప్రజల ప్రయాణ సౌకర్యం కోసం నిర్మించబడినవని, ధాన్యం ఆరబెట్టడానికి వినియోగించడం చట్టపరంగా తప్పు మాత్రమే కాకుండా, ఇతరుల ప్రాణాలకు హాని చేసే చర్యగా పరిగణించబడుతుందని పేర్కొన్నారు.

## మండల ఉపాధ్యక్షునీగా దేవరకొండ శ్రీనివాసాచారి



ఓదెల/పెద్దపల్లి నవంబర్ 20(అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రంలో మండల స్వర్ణకార సంఘం అధ్యక్షులు వెలిశోజు రవీంద్ర చారి ఆధ్వర్యంలో గురువారం కొలనూరు గ్రామానికి చెందిన దేవరకొండ శ్రీనివాసచారి ని మండల స్వర్ణకారుల సంఘం ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఉపాధ్యక్షున్ని సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెలిశోజు శ్రీధర్ చారి కోశాధికారి కొండపాక నరసింహ చారి దేవరకొండ ప్రభాకర్ చారి కొండపాక వరుణ్ బోనాల సూర్యనారాయణ వెలి శో జు శ్రీనివాసచారీ వెలిశో జు హరీష్ చారి పాంచాల వెంకట చారి దిలీప్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ రెండవ వార్డులో జోరుగా కొన సాగుతున్న అభివృద్ధి పనులు



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్20/ అక్షరంన్యూస్:ఎమ్మెల్యే మదన్ హన్ రావు ప్రత్యేక చొరవతో మునిసిపల్ పరిధిలోని రెండవ వార్డ్ లో అభివృద్ధి పనులుజోరుగా కొనసాగుతున్నాయి వార్డ్ లో ఆగిపోయిన సిసి రోడ్డునిర్మాణ పనులు అమృత్ 2 పనులుశరవేగంగా కొనసాగుతున్నాయి కాంగ్రెస్ పార్టీ నాయకుడుమంచిర్యాల విద్యాసాగర్ నిరంతరం పనులను పర్యవేక్షిస్తూ వార్డ్ ప్ర జలమన్ననలు పొందుతున్నాడు వార్డులో ని ఇండ్లకు వెళ్లేనల్ల కలెక్షన్లు డ్రైనేజీ పైపులకుఎటువంటిఆటంకం కలగకుండామరీ దగ్గ రుండి మరీ పనులను పర్యవేక్షిస్తున్నాడు

# ఎన్ టి పి సి టౌన్షిప్ హనుమాన్ టెంపుల్‌లో వైభవంగా పదివేల దిపోత్సవం





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కార్తీకమాసం చివరి రోజును పురస్కరించుకొని ఎన్ టి పి సి ఆంజనేయ స్వామి దేవాలయంలో. గురువారం పదివేల దీపోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గురువారం రాత్రి స్థానిక పర్మనెంట్ టౌన్షిప్ లో గల శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో పదివేల దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమానికి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని 10 వేల దీపోత్సవం ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమం మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుతారని పేర్కొన్నారు, ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం అంతా దీప కాంతులతో తేజోమయమైంది. శంకు చక్రాలు స్వస్తిక్ ఓం జైట్క శ్రీరామ్ అనే అక్షరాలపై దీపాలు





వెలిగించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలిపాక సుజాత హెచ్ఆర్ అధికారి వెంకటేశ్వర్లు నవనీత్ రాథోడ్ విష్ణుదేవరావు మహిళా భక్తులు సంధ్యారెడ్డి తోపాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు రుద్రర బట్లబ శ్రీకాంత్ శర్మ మాట్లాడుతూ కార్తీక మాసం చివరి రోజును పురస్కరించుకుని లోక కళ్యాణం కోసం ఏర్పాటుచేసిన

# ఘనంగా 58వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభలు





**• హాజరైన జనగామ వేస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్**

జనగామజిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) నవంబర్ 20:

జనగామ జిల్లా కేంద్రంలో 58వ గ్రంథాలయ వారోత్సవ ముగింపు సభలు ఘనంగా నిర్వహించడం జరిగింది. గురువారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీపీ రాజమహేంద్ర నాయక్ పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పుస్తకం చదవడం వలన మన జ్ఞానం పెరుగుతుందని అన్నారు. నేటి తరాలలో సెల్ ఫోన్లకు బానిసలైతున్నారని పుస్తకం చదివితే మెదడులో అలాగే ఉంటుంది కానీ సెల్ ఫోన్ లో చూస్తే మరల ఉదయం గూగుల్లో లో కొట్టుకొని చూడవలసి వస్తుందని చెప్పడం జరిగింది. అలాగే పలువురు వక్తలు మాట్లాడుతూ జనగామ జిల్లాలో ఇదివరకు ఎన్నడూ జరగని విధంగా గ్రంథాలయ వారోత్సవాలు, గ్రం థాలయ అభివృద్ధి చేస్తున్న రాంబాబుని పలువురు అభినందించారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలలో విజేతలుగా నిలిచిన వి. ద్యార్థులకు మేమోరాండం, మెడల్ తో సత్కరించారు. అలాగే జనగామ జిల్లా కవులను. కళాకారులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ రచయితల సంఘం అధ్యక్షులు నక్క సురేష్, పట్టవర్తన భాస్కర్, జీవై గిరి ఫౌండేషన్ అధ్యక్షులు జి కృష్ణ, జోగు అంజయ్య. సెక్రెటరీ సుధీర్. మార్కెట్ చైర్మన్ బనుకు శివరాజ్ యాదవ్. జీడికల్ దేవస్థాన చైర్మన్ ఏలి నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చంద్ర రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్. నామల బుచ్చయ్య, గౌరిగి రవి, గాదే మహేందర్ రెడ్డి. మార్కెట్ డైరెక్టర్లు జిల్లా మహమ్మద్ బాసు మియా, పర్ష సిద్దేశ్, తోటకూరి రమేష్, నాయకులు మండల నాయకులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది. వివర్స్ కాలనీ ప్రజలు, రాంబాబు అన్న యువసేన సభ్యులు పాల్గొనడం జరిగింది.



## ఓటరు జాబిత ప్రచురణకు షెడ్యూల్ విడుదల



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 20/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి ఎంపీడీవో కార్యాల యంలో ఓటరుతుది జాబితా షెడ్యూల్ ను గురువారంఎల్లారెడ్డిఎంపీడీవోతాహిరబేగం ప్రచురించారు జిల్లా పంచాయతీ అధికారు లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాలు జారీ చేయడంతో పంచాయతీలు వార్డుల వారిగా ఓటరుజాబితాను మరోసారి సవ రించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టా రు ఈనెల 20 నుండి 23 వరకు గ్రామాల లో ఓటరు జాబితాల సవరణకు ఎన్నికల సంఘం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది గ తంలో వెల్లడించిన జాబితాలో నమోదు కా కుండా కొత్తగావచ్చినదరఖాస్తులను ఇందు లో పరిశీలించనున్నారు ఇదివరకున్న వాటి లో తప్పుల సవరణ అభ్యంతరాల స్వీకర ణ చేపట్టనున్నారు 21న ఓటరు దరఖాస్తు లఅభ్యంతరాలపరిష్కారం 23న పంచా యతీ వార్డుల వారీగాతుదిఓటరు జాబితా పోలింగ్ కేంద్రాల ప్రచురణ చేపట్టనున్నారు ఈకార్యక్రమంలో ఎంపీడీవో తాహీరా బేగం ఎంపిఓ ప్రకాష్ కార్యాలయసిబ్బంది తదిత రులు పాల్గొన్నారు

## ప్రభుత్వఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 20/ అక్షరంన్యూస్:

మండల కేంద్రమైన లింగం పేటకుచెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవా ది మోయన్ ఖాద్రి జన్మదినాన్ని పురస్కరిం చుకొనిఎల్లారెడ్డిముస్లింవెల్ఫేర్ కమిటీఅధ్య క్షుడు మాజీ జెడ్పిటిసి షేక్ గయాజుద్దీన్ గు రువారంఎల్లారెడ్డిప్రభుత్వాసుపత్రిలో రోగు లకు పండ్లను పంపిణీ చేశారుఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ హైకోర్టు న్యాయ వాది మోయిన్ ఖాద్రినిండునూరేళ్ల ఆయు రారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు ఆయన ప్రజలకుమరింత సేవలను అందిం చాలని భగవంతునితో కోరుకుంటూ ఆయ నకుజన్మదినశుభాకాంక్షలుతెలుపుతున్నాననీ అన్నారు జన్మదినాన్ని పత్యేక సేవా కా ర్యక్రమాలతో జరపడం ఎంతో సంతోషంగా ఉందని ఇది సమాజానికి శుభ సందేశాన్ని స్తుందనీ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సీనియర్ సియాసత్ ప్రతినిధి గౌస్ అలీ ఖామోష్ ఉ న్నారు

## సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినిహాయింపు ఇవ్వాలి

- కరీంనగర్ టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు -మర్రి అవినాష్



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 20/అక్షరం న్యూస్:

విద్యారంగ సమస్యలు,ఉపాధ్యాయుల సమస్యల సేకరణలో భాగంగా టిపిటిఎఫ్ జమ్మికుంట, ఇల్లందకుంట మండల శాఖలు మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వం సేకరించారు. బీఈడీ.టిటిసి చేసిన తర్వాత డీఎస్సీలో పాసై అనేక సంవత్సరాలు గడిచిన తర్వాత టెట్ రాయమనడం అనేది సరైన విధానం కాదని, దాని నుండి సీనియర్ ఉపాధ్యాయులను మినహాయించాలని . విద్యారంగా సమస్యలను ఉపాధ్యాయుల సమస్యలను పక్క తోవ పట్టించడానికె ప్రభుత్వాలు టెట్ తీసుకొస్తున్నాయని. ప్రభుత్వాలు మారిన పాలకుల విధానాలలో ఎలాంటి మార్పులు కనిపించడం లేదని అనేక వ్యత్యాసాలతో పలు యాజమాన్యాలలో వివిధ పేర్లతో చలామణి అవుతున్నా అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలన్నిటిని ఒకే గొడుగు కిందికి చేర్చి కామన్ స్కూల్ విధానం, శాస్త్రీయ విద్యా విధానం కొరకు పోరాటం చేయవలసిన అవసరం ఉందని కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ మర్రి అవినాష్ పిలుపునిచ్చారు. ఐదు డిఏ లు పెండింగ్ లో ఉన్నాయి. పి ఆర్ సి ని వెంటనే అమలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగంలో పాత ప్రభుత్వాలు చేసిన విధ్వంసాలను సరి చేయవలసింది పోయి కొత్త ప్రభుత్వం మరిన్ని కొత్త సమస్యలను కొని తెచ్చిపెడుతుంది. పాఠశాలల ను పర్యవేక్షణ చేయడానికి ఉపాధ్యాయ బృందాలను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు దిగజారి పోయే ప్రమాదం ఉంది కావున వాటిని వెంటనే రద్దు చేయాలని, రిటైర్డ్ అయిన ఉద్యోగ,ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ సీనియర్ నాయకులు గుంటి ఎల్లయ్య, శీలం సారభద్రస్వామి, జమ్మికుంట మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కొండపాక తిరుపతి, పాక కుమారస్వామి వివిధ పాఠశాలల ఉపాధ్యాయినినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదు

- రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో గ్రామాల్లో ఎగిరేది కాషాయ జెండా.
- స్థానిక సంస్థ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత నాది.
- బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు. ఎంపీ ఈటల రాజేందర్



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 20/అక్షరం న్యూస్:

రాష్ట్ర ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలేదని మల్కాజ్ గిరి ఎంపీ బిజెపి నాయకులు ఈటల రాజేందర్ అన్నారు.ఎంపీ ఈటల రాజేందర్ జమ్మికుంటలో పాత్రికేల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ లను గెలిపించుకునే బాధ్యత నాదే అన్నారు. ప్రభుత్వం రైతు కోసం పట్టించుకోవట్లేదని,పంటలు చేతికి వచ్చాయి కానీ కాంటాలు లేవు, మిల్లుల్లో రోజుల తరబడి ధాన్యం దింపుకోకుండా ఇబ్బంది పెడుతున్నారు. క్వీటాల్ కి 8 కేజీల తరుగు తీస్తున్నారు. ఆరుగాలం కష్టపడితే ఈ దోపిడీ ఎందీ అని రైతులు అడుగుతున్నారు. మీరు సన్న వడ్లకు ఐదువందల రూపాయల బోనస్ ఇస్తా అన్నారు.. ఇంకా అందరికీ అందలేదు ఈసారి అయినా ప్రతి రైతుకు అందించాలని కోరుతున్నాను. రెండు లక్షల రుణమాఫీ కూడా ఇంకా పెండింగ్ లో ఉంది. వర్షాలు పడి వరి మునిగింది, తుఫాను మట్టి పాలు చేసింది.. - నష్టపోయిన రైతులకు మీరు ప్రకటించిన 10 వేలు వెంటనే ఇవ్వాలానీ డిమాండ్ చేశారు. పత్తి విషయంలో కూడా నాన్చకుండా కొనుగోళ్లు చేయాలి. 7 క్వింటాల్ నిబంధన లేకుండా కొనుగోళ్లు చేయాలని కోరుతున్నాం. సీసీఐ కూడా వర్షం వల్ల నష్టపోయి ఉన్నారు. కాబట్టి నిబంధనలు సడలించాలి. ఫసల్ భీమా రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో చెల్లిస్తే రైతులకు ఇబ్బంది ఉండేది కాదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో అత్యధిక వార్డు మెంబర్స్, సర్పంచులను, ఎంపిటీసీ,ఎంపీపీ, జీపీటీసీలను గెలిపించుకుంటాం. వీరంతా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉంటారు. వారికి ఉన్నంత అవగాహన మాకు కూడా ఉండదు. ఎమ్మెల్యేగా గెలవాలి అంటే వీరి పాత్ర కీలకం. ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంది. రెండు మున్సిపాలిటీలలో కూడా బూత్ పటిష్టం చేసుకొని గెలిపించుకుంటాం. 107 గ్రామ పంచాయితీలలో మెజారిటీ గెలిచే సత్తా మాకే ఉంది. ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎలా కష్టపడ్డానో ఇప్పుడు కూడా అంతే కష్టపడి గెలిపించుకుంటాం. త్వరలోనే నాయకులు కార్యకర్తలందరితో స్ట్రాటజీ మీటింగ్ పెట్టుకుంటాం అని అన్నారు.నేను ఇక్కడికి వచ్చాక గత 20 ఏళ్లలో జెడ్పీటీసీ,ఎంపీపీ, మున్సిపల్ చైర్మన్ ఓడిపోయింది లేదు. 80 శాతం సర్పచులు మావే. ప్రతి ఎన్నికలో భారీ మెజారిటీతో గెలిపించుకున్నాం. హుజూరాబాద్ ప్రజలకు నా విజ్ఞప్తి మా వాళ్ళని గెలిపించి ఇవ్వండి. పనులు చేయించే జిమ్మేదార్ నాది అని హామీ అని హామీ ఇచ్చారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన ఒక సవత్సరం తరువాత ఏడాదిగా ఏం చేశారు అని ధర్నా చేశారు. మరి ఇప్పుడు గెలిచి రెండేళ్లు అవుతుంది ఏం చేశారు. మీ ముఖం ఎక్కడ పెట్టుకుంటారు అని అడుగుతున్న. ప్రజలు చీకట్లో ఉండి పోయినం బిడ్డ అని ఏడుస్తున్నారు. అయిపోయింది ఏదో అయిపోయింది అప్పుడప్పుడు రా బిడ్డ అని అడుగుతున్నారు. నువ్వు రాకపోతే వెలుగు లేదని ప్రజలంటున్నారు.

నేను మీడియాను, సోషల్ మీడియాను నమ్ముకున్న వాణ్ణి కాదు. ప్రజలను, ధర్మాన్ని, పనిని నమ్ముకున్న వాణ్ణి. 25 ఏళ్లు ఇలానే బ్రతికిన. ఉన్నదాన్నే చెప్పుకునే తెలివి లేని వాళ్ళం.

నన్ను 25 ఏళ్లు గుండెల్లో పెట్టుకున్న గడ్డ హుజూరాబాద్.ఈ ప్రజలను ఎలా మర్చిపోతా.

తట్టెడు మట్టి తీయలేదు అన్నారు కదా..

మీరు వంద స్పీడ్ తిరుగుతున్న 4 లైన్ల రోడ్లు ఎవరు వేశారు? కంటిరెప్పపాటు కరెంటు పోకుండా ఉండే సబ్ స్టేషన్లు ఎవరు కట్టించారు, ఎప్పుడు జలకళ ఉండేలా చెక్ డామ్ లు నిర్మించింది ఎవరు, కమలాపూర్లో ఎడ్యుకేషన హబ్ తయారు చేసింది ఎవరు.ఇవన్నీ మా ప్రజలకు తెలుసు. దొంగముఖాలకు అర్థం కావు.. అబద్ధాలు నమ్ముకొని బ్రతికే వారు.. వారికి ప్రజలే బుద్ధి చెప్తారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభా, బిజెపి కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట పట్టణ బీజేపీ మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, మాజీ సర్పంచ్ సురేందర్ రాజు, మాజీ జెడ్పీటీసీ శ్రీరామ్ శ్యామ్, మహిళా మోర్చా జిల్లా అధికార ప్రతినిధి రమ రెడ్డి, నాయకులు సమ్మయ్య, దేవిక, చొప్పరి వేణు, పొడిటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకమయిన 38 ముదిరాజ్ సంఘాల నేతలు

**బేగంపేట్‌లోని టూరిజం ప్లాజాలో కీలక సమావేశం**

**బిబీసీ గ్రూప్ “డి” నుంచి బీసీ గ్రూప్ “ఏ” కిలి మార్చే అంశంపై విస్తృత చర్చ**

**జీవో ఎంఎస్ నం .15 అమలుకు ఎదురవుతున్న సవాళ్లపై వ్యూహరచన**

**సమావేశంలో పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్న ప్రముఖులు**

**బీసీ ఉద్యమంలో కీలక పాత్ర పోషించాలని సమావేశం లో ఏకగ్రీవ తీర్మానం..**

**నవంబర్ 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా వేడుకలను..**

**డిసెంబర్ 1న పోలీస్ క్రిష్టయ్య వర్ధంతి ని అధికారంగా నిర్వహించాలని డిమాండ్**



హైదరాబాద్ బేగంపేట్ నవంబర్ 20 అక్షరం న్యూస్

ముదిరాజ్ జాతి అభివృద్ధి, సామాజికంగా ముదిరాజులను బలపరచడం, రాజకీయ గుర్తింపును సాధించడం కోసం పార్టీలకు అతీతంగా ముదిరాజ్ అఖిలపక్ష సమావేశం బుధవారం హైదరాబాద్ బేగంపేట్‌లోని టూరిజం ప్లాజాలో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 38 ముదిరాజ్ సంఘం నాయకులు ,వివిధ విభాగాలలో పనిచేస్తున్న కీలక నాయకులు,వివిధ పార్టీల నాయకులు,సామాజిక ప్రతినిధులు హాజరై పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి నిర్ణయాలను తీసుకున్నారు.ముఖ్యంగా ఈ సమావేశంలో ప్రధానంగా ముదిరాజ్‌లను బీసీ గ్రూప్ “డి” నుంచి బీసీ గ్రూప్ “ఏ” కి మార్చే అంశంపై విస్తృత చర్చ జరిగింది. అంతేకాకుండా జీవో ఎంఎస్ నం .15 అమలుకు ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు సమగ్రమైన వ్యూహరచన అవసరమని సమావేశంలో నేతలు అభిప్రాయపడ్డారు.అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, లేనిపక్షంలో పార్టీల వారీగా రిజర్వేషన్లు కేటాయించే విధానం ప్రారంభమైతే బీసీలకు మొత్తం 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సి వస్తుందని నాయకులు డిమాండ్ చేశారు. అందులో జనాభా ఆధారంగా ముదిరాజ్‌లకు 16 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరారు.నవంబర్ 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, డిసెంబర్ 1న తెలంగాణలో తొలి అమరుడు అయిన పోలీస్ క్రిష్టయ్య వర్ధంతిని ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సమావేశం కోరింది. అదేవిధంగా ట్యాంక్‌బండ్‌పై వీరుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

మనతరం ముగిసింది వచ్చే తరానికైనా వారిది కడదాం :-

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ..మన తరం ముగిసింది%ొ% ఇప్పుడు ఆలస్యానికి చోటు లేదు.మన తరాలు ఎదుర్కొన్న బాధలు, అన్యాయం, అవకాశాల కొరత..ఇవన్నీ ఇక్కడితో పూర్తి కావాలి..వచ్చే తరానికి మనమే వారధి కడదాం ..ఇప్పటిదాకా ఎవరైనా ఇస్తారేమో అని ఎదురు చూశాం ..ఆ చూసే రోజులు పోయాయి%ొ%ఎదురుకాలం మనమే రాద్దాం.. దారిని మనమే వేద్దాం...ముదిరాజుల ఐక్యతే మన బలం. మన హక్కులు, మన గౌరవం, మన వర్గీకరణ.. ఇవి మనకు వరంగా లేవు, హక్కులుగా రావాలి.పార్టీలు మారినా మా లక్ష్యం మారకూడదు..నాయకులు మారినా మన పోరాటం ఆగదు.ఇక్కడి నుంచి ప్రతి అడుగు స్పష్టంగా ఉండాలి.. ఉంటుంది .. ముదిరాజ్ ల బీసీ ఏ వర్గీకరణ కోసం,మన యువతకి అవకాశాల కోసం,మన జాతి భవిష్యత్తు కోసం, ఎవరూ నిలువలేని బలంతో ముందుకు సాగుదాం .మన తరం ముగిసింది%ొ%ఇప్పుడు మార్పు మన చేతుల్లో ఉంది.వచ్చే తరానికి వెలుగు చూపే దారి మనమే కడదాం %ొ% మనమే నడిపిద్దాం.. అని బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు..

కాసాని వీరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ%ొ

%ముదిరాజ్ సమాజానికి న్యాయం జరగాలంటే ముదిరాజులు బీసీ డి నుండి బీసీ ఏ లోకి మార్పు అత్యవసరమని జాతీయ ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేష్ ముదిరాజ్ స్పష్టం చేశారు..రాష్ట్రవ్యాప్తంగా 38 సంఘాలు ఒకే వేదికపైకి రావడం చారిత్రాత్మక ఘట్టమని ఆయన పేర్కొన్నారు.మన జాతి అభివృద్ధి కోసం ఇక మాటలు కాదు ..స్పష్టమైన చర్యలు కావాలంటూ పిలుపునిచ్చారు... బీసీ ఏ వర్గీకరణ మన హక్కు” అని కాసాని వీరేష్ నినదించారు..అన్నీ సంఘాలు కలిసి రావడం ముదిరాజ్ సమాజ బలాన్ని పెంచుతుందని అన్నారు... ప్రభుత్వం మన న్యాయమైన డిమాండ్‌ను సానుకూలంగా పరిగణించాలని కోరుతున్నామని కాసాని వీరేష్ అన్నారు.ముదిరాజ్‌ల ఐక్యతే మన శక్తి. వర్గీకరణ మార్పు సాధించేవరకు మన పోరాటం ఆపకూడదని కోరారు..మన న్యాయమైన డిమాండ్ ను ప్రభుత్వం ముందు ఉంచుతామని ప్రభుత్వం స్పందించకపోతే ప్రతీ ముదిరాజ్ బిడ్డ మన జాతి గౌరవం కోసం మన హక్కుల సాధన కోసం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు..

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609